సాక్షి
రంగారెడ్డి
మంగళవారం । 12 । డిసెంబర్ । 2023



అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఇబ్రహీంపట్నం మండలం ఎంపీ పటేల్‌గూడలో గ్రామస్తుల ఫిర్యాదుతో అధికారులు చర్యలు తీసుకున్నారు. 8లో▸



శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి అభిషేకం చేస్తున్న భక్తులు



శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ పుష్కరిణిలో స్నానం చేస్తున్న భక్తులు

కార్తీక శోభ

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో జిల్లాలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్ల శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామి జాతరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

– మంచాల



భక్తులతో కిక్కిరిసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం

న్యూస్‌రీల్

ఫార్మాసిటీ అక్రమాలపై విచారణ చేపడతాం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు

యాచారం: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఫార్మాసిటీని రద్దు చేసి, అక్రమాలపై విచారణ చేపడతామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతులు సోమవారం ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మాసిటీని అడ్డం పెట్టుకుని కొందరు అక్రమాలకు పాల్పడ్డారని, కొంత మంది అధికారులు ఆక్రమణదారులకు అండగా నిలిచారని ఆరోపించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులో కోట్లాది రూపాయలు అక్రమాలు జరిగాయని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో కుర్మిద్ద సర్పంచ్ బందె రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు యాదయ్యచారి, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి మళ్లీ షురూ



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 138 అర్జీలు అందాయి. శాసనసభ ఎన్నికల విరామం అనంతరం సోమవారం నుంచి ఈ కార్యక్రమాన్ని తిరిగి చేపట్టారు. అడిషనల్ కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రజావాణి వినతులపై చేపట్టిన చర్యల గురించి ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ.. ప్రజావాణి సైట్‌లో పూర్తి వివరాలు అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజేశ్వర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతిలో పత్తి సాగు మేలు



రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

హయత్‌నగర్: పత్తిని శాస్త్రీయ పద్ధతిలో సాగు చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని, రైతులు దీనిపై దృష్టి పెట్టాలని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. హయత్‌నగర్‌లోని మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థలో సోమవారం రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్‌కే బిల్, క్రీడా డైరెక్టర్ ఎస్‌కే రవి, డీబీవీ రమణ, విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు సరైన సమయంలో విత్తనాలు విత్తాలని, కలుపు నివారణకు తగిన సమయంలో చర్యలు తీసుకోవాలని, పురుగు మందులను సకాలంలో చల్లాలని సూచించారు. విత్తనాన్ని అధికారుల సూచన మేరకు తగిన ఎడంలో(దూరంలో) విత్తుకోవాలని అన్నారు. నీటి వనరులు ఉన్న రైతులు తగిన మోతాదులో నీటి తడులు ఇవ్వాలని, సస్యరక్షణ చర్యల్లో నిర్లక్ష్యం వహించరాదన్నారు. పత్తి సాగులో అధునాతన యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని, శాస్త్రవేత్తల సూచనల మేరకు యంత్రాలను వాడడం ద్వారా ఖర్చులను తగ్గించి అధిక లాభాలు పొందొచ్చన్నారు. నాగపూర్ పత్తి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కేవీ రావు, శ్రీనివాస్, వెంకటేశ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్ పోటీల్లో సత్తా

హన్మకొండ: హనుమకొండ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు సోమవారం ముగిశాయి. 18 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్న పోటీలు నువ్వా.. నేనా అన్నట్లు సాగాయి. వివిధ కేటగిరీల్లో హనుమకొండ క్రీడాకారులు ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. రెండో స్థానంలో జగిత్యాల, మూడో స్థానంలో రంగారెడ్డి జిల్లాలు నిలిచాయి.

కొనసాగుతారా ?

గ్రేటర్ పరిధిలోని ముగ్గురు కలెక్టర్లపై నిర్ణయం ఏమిటో?

- కొత్త ప్రభుత్వం ఏర్పాటు నేపథ్యంలో చర్చోపచర్చలు



సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు జిల్లాల కలెక్టర్లు వారి స్థానాల్లో కొనసాగుతారా? లేక బదిలీ అవుతారా అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వం వారిని కొనసాగిస్తుందా లేక ఇతర ప్రాంతాలకు పంపిస్తుందా అన్న చర్చ రాజకీయ వర్గాలతో పాటు సాధారణ ప్రజల్లోనూ నడుస్తోంది. ఎన్నికల బదిలీల్లో భాగంగా గ్రేటర్ పరిధిలోని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అమయ్‌కుమార్‌ను బదిలీ చేశారు. ఆయన స్థానంలో గౌతమ్ పొత్రుకు బాధ్యతలు అప్పగించారు. అలాగే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా వ్యవహరిస్తున్న హరీశ్‌పై కూడా ఈసీ కన్నెర్ర జేసింది. దీంతో ఆయనను బదిలీ చేస్తూ.. భారతి హోళికేరిని నియమించింది. కాగా, అంతకుముందే ఎన్నికల బదిలీల్లో భాగంగా ఖాళీగా ఉన్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి నియమించారు. తాజాగా ఎన్నికల ఘట్టం ముగిసింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్థానే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలో నియమితులైన వీరిని తిరిగి అదే స్థానాల్లో కొనసాగిస్తారా ? లేక వేరే వారిని రప్పిస్తారా అన్నది అంతుపట్టడం లేదు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో భూములకు సంబంధించిన అవకతవకలు, అక్రమాలు ఎక్కువ. ఆ జిల్లాలు రాజధానిలో భాగమై ఉండటంతో భూముల ధరలు బంగారాన్ని మించి పోవడంతో భూ కబ్జాదారులు, భూ తగాదాలు ఎక్కువే. వాటిని ఆసరా చేసుకొని రెండు జిల్లాల్లోని రెవెన్యూ అధికారులు అవకతవకలకు పాల్పడి భారీగా ఆస్తులు కూడబెట్టుకున్నారనే ఆరోపణలున్నాయి. ధరణి అవకతవకలు సైతం ఈ జిల్లాల్లో ఎక్కువే. ఈ నేపథ్యంలో ప్రక్షాళన చర్యల్లో భాగంగా ఎక్కువ కాలం వేచి చూడకుండా గత ప్రభుత్వ హయాంలో నియమితులైన వారిని వెంటనే మార్చి తమకు అనుకూలురైన కలెక్టర్లను ప్రభుత్వం నియమించుకుంటుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

పార్లమెంట్ ఎన్నికల వరకు కొనసాగింపు?

ఇదిలా ఉండగా, త్వరలోనే పార్లమెంట్ ఎన్నికలు కూడా జరగనున్నందున ఆ ఎన్నికల వరకు కూడా ప్రస్తుతమున్న వారినే కొనసాగించవచ్చునని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. వేరేవారిని తీసుకోవాలనుకున్నా ఎన్నికల నిబంధనలు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉండటం, తదితర అంశాలను ప్రస్తావిస్తున్నారు.

బల్దియా కమిషనర్ సైతం..

జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ సైతం ఇక్కడ ఎంతకాలం ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పే ఆయనకు సైతం వర్తిస్తుందని చెబుతున్నారు. ఆ లెక్కన ఆయన ఏపీకి వెళ్లాల్సి ఉంటుంది. అందుకు ఎంత సమయం పడుతుందో తెలియనప్పటికీ, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న ఆయన పార్లమెంట్ ఎన్నికల వరకు జీహెచ్‌ఎంసీలో కొనసాగవచ్చుననే అభిప్రాయాలున్నాయి.

అర్వింద్‌కు స్థానచలనం?

మరోవైపు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) కమిషనర్ అర్వింద్‌కుమార్‌కు స్థానచలనం కలిగే సూచనలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో కీలక భూమిక పోషించిన అర్వింద్‌పై అనేక అంశాల్లో ప్రస్తుత సీఎం రేవంత్ నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యంగా భూముల వేలాలు, ఔటర్‌రింగ్‌రోడ్డు టోల్ టెండర్ల వ్యవహారాన్ని తప్పుబట్టారు. ఇదే అంశంపై అర్వింద్ ఏకంగా రేవంత్‌కు పరువు నష్టం నోటీసులు కూడా జారీ చేశారు. తాజాగా, ఈ శాఖను కూడా సీఎం పర్యవేక్షిస్తున్నందున..అర్వింద్‌ను అక్కడ కొనసాగించడం కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాలి

కలెక్టర్ భారతి హోళికేరి



సాక్షి, రంగారెడ్డిజిల్లా: 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకున్న వారందరినీ ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని కలెక్టర్ భారతి హోళికేరి అధికారులకు సూచించారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ బూత్‌ల వారీగా విస్తృతస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. హైదరాబాద్ నుంచి సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులతో కలిసి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ భారతి హోళికేరి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, జనవరి 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆ తరువాత కూడా మార్పులు, చేర్పులకు సంబంధించి జనవరి 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంటుందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను 2024 ఫిబ్రవరి 2వ తేదీ వరకు పరిశీలన పూర్తి చేసి, ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్‌ఓలు, ఎఈఆర్‌ఓలను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలన జరిపించాలని, డూప్లికేషన్లు లేకుండా చూడాలని, 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల వివరాలను మరోమారు సమగ్రంగా పరిశీలించాలన్నారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఇంకా ఎక్కడైనా కొత్తవి ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ముఖ్యంగా 1,450 పైచిలుకు ఓటర్లు కలిగిన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ప్రతిపాదించాలని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ జరిగిన పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తూ, అందుకు గల కారణాలను అన్వేషించాలని ఆదేశించారు.





ఆస్పత్రిలో కేసీఆర్‌ను కలిసి పరామర్శిస్తున్న ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు

కేసీఆర్‌కు ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శ

చేవెళ్ల: బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకుని ప్రజల మధ్యలోకి రావాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి అన్నారు. తుంటి మార్పిడి సర్జరీ తర్వాత చికిత్స పొందుతున్న ఆయనను సోమవారం యశోద ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని కొద్దిగా విశ్రాంతి తీసుకుంటే నయం అవుతుందని వైద్యులు తెలిపారన్నారు.

పరామర్శించిన సబితారెడ్డి

మహేశ్వరం: యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం షాద్‌నగర్ డివిజన్ పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అధికారులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు వినయ్‌కుమార్, శరత్‌చంద్రబాబు, ఎంపీపీ ఖాజా ఇద్రీస్, జెడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాల, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, ఎస్‌ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి

కేశంపేట: సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడలో భక్తులు అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాండ్ర విశాల, గ్రామ ఉప సర్పంచ్ అబ్బి సుందరయ్య, తాండ్ర శ్రావణ్‌రెడ్డి, తాండ్ర కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సులు పెంచుతాం

- ఆర్టీసీ ఎండీ సజ్జనార్
- 'ఉచితం' అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలన
- జేబీఎస్‌లో ఆకస్మిక తనిఖీలు
- పెరిగిన రద్దీతో బస్సుల సంఖ్య పెంచనున్నట్లు వెల్లడి

సాక్షి, సిటీబ్యూరో: మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం అమలు తీరుపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈమేరకు ఆయన జూబ్లీ బస్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మహిళా ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఉచిత ప్రయాణ సదుపాయం ఎంతో బాగుందని, చార్జీల భారం తప్పిందని సంతోషం వ్యక్తం చేశారు. జేబీఎస్-ప్రజ్ఞాపూర్, జేబీఎస్-జనగామకు వెళ్లే పల్లె వెలుగు బస్సుల్లో, బాన్సువాడకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులో ఎండీ మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం జేబీఎస్ నుంచి రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్‌కు వెళ్లే (రూట్ నంబర్ 18 వీ/జే) సిటీ ఆర్డినరీ బస్సులో మెట్టుగూడ వరకు పయనించారు. ఆ బస్సులో మహిళా ప్రయాణికులకు సజ్జనార్ స్వయంగా జీరో టికెట్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యానికి మంచి స్పందన వస్తోందని అన్నారు. మహిళలకు ప్రయాణ భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన ఈ పథకాన్ని.. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

బస్సుల పెంపు..

మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఉచిత బస్ ప్రయాణ పథకం అమలుపైన మార్గదర్శకాలను విడుదల చేసి 40 వేల మంది సిబ్బందికి అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే మహిళలంతా స్థానికతను నిర్ధారించుకునేందుకు తమ ఆధార్ కార్డులను సిబ్బందికి చూపించి సహకరించాలని కోరారు. ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రవేశపెట్టగానే రద్దీ పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్సులను నడిపేందుకు ప్రణాళికలను రూపొందించామని చెప్పారు. రద్దీ సమయాల్లో ప్రయాణికులు కొంత సంయమనం పాటించాలని కోరారు. ఆర్టీసీ సేవల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (గ్రేటర్ హైదరాబాద్ జోన్) వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, సికింద్రాబాద్ ఆర్‌ఎంలు శ్రీధర్, ఖుష్రోషా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

కాల్ సెంటర్‌కు ఫోన్ చేయండి..

ప్రయాణికులకు 24 గంటల పాటు అందుబాటులో ఉండే సంస్థ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సజ్జనార్ చెప్పారు. ప్రయాణంలో ఇబ్బందులపైన ఫోన్ :040-69440000, 040-23450033 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

అక్రమాలపై విచారణ చేయండి

- కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి భీంభరత్
- ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు ఫిర్యాదు



వికాస్‌రాజ్‌కు ఫిర్యాదు చేస్తున్న భీంభరత్

చేవెళ్ల: అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేయాలని చేవెళ్ల నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన అభ్యర్థి పామెన భీంభరత్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలను సోమవారం ఎలక్షన్ కమిషన్ అధికారి వికాస్‌రాజ్‌కు అందజేశారు. గత నవంబర్ 30న జరిగిన పోలింగ్‌లో 1,93,343 ఓట్లు పోలైనట్లు అధికారులు లెక్కలు చూపించారని.. డిసెంబర్ 3న చేపట్టిన కౌంటింగ్‌లో 1,93,834 ఓట్లుగా లెక్కించారని తెలిపారు. ఇందులో 491 ఓట్ల వ్యత్యాసం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి తోడు 126, 143, 265 నంబర్ బూత్‌లలో వందశాతం పోలింగ్ జరిగినట్లు చూపడంపై తనకు అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు ఈ అవకతవకలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. తన ఫిర్యాదుపై ఎన్నికల అధికారి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు జనార్దన్‌రెడ్డి ఉన్నారు. ఇదిలా ఉండగా భీంభరత్ 268 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే.

BEFORE THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT ; L.B.NAGAR
I.A.No. 3826 OF 2023 IN
G.W.O.P.No. 103 OF 2023

Between:
Rapolu Eswaramma and Anr. ...Petitioners
AND
Avuti Shiva Kumar ...Respondent
To,
Whomsoever it may concern

Please take notice that the above -named Petitioners have filed the above G.W.O.P. against the respondents seeking the relief of appointing Petitioner No. 1 as guardian to the person and properties of the Petitioner No. 2, on the file of Hon'ble Principal District Judge. Rangareddy District, At L.B. Nagar. The petitioners herein filed the above I.A. No. 3826 of 2023 in GWOP No. 103 of 2023, seeking injunction against the respondents from alienation of the petition schedule properties. The above said I.A. is posted on **14.12.2023.** Therefore, if anyone have any objection and wish to contest the above said IA in GWOP, they can appear before the Hon'ble Principal District Judge, Rangareddy District, At L. B. Nagar, on the above said date at 10:30 AM either in person or through pleader. Otherwise, the matter will be decided Ex -Parte.

PETITION SCHEDULE PROPERTIES

SCHEDULE A PROPERTY

All that piece and parcel of open land bearing Plot No. 77, admeasuring 163 Sq. yards, equivalent to 136.28 Sq. Mtrs., in Sy. Nos. 13, 14, 16, 17, 18 & 60, situated at Nadergul Village, Balapur Mandal (Previously Saroornagar Mandal), Ranga Reddy District under Badangpet Nagarpanchayat, Champapet. Telangana and bounded as follows- **North**: Plot No. 78, **South**: Plot No. 76, **East**: Plot No. 61, **West**: 30'Wide Road.

SCHEDULE B PROPERTY

All that piece and parcel of House No. 7-243/A/1 (PTIN No. 1177031903) on Plot No. 243, admeasuring 130 Sq. yards or equivalent to 108.69 Sq. mtrs., having plinth area 740 Sft., with RCC Roof in Sy. Nos. 77 Part & 90 Part situated at Balapur Village, Balapur Revenue Mandal, Ranga Reddy District and bounded as follows- **North**: Plot No.244, **South**: Plot No. 242, **East**: 30' Wide Road, **West**: Plot No. 192

SCHEDULE C PROPERTY

All that piece and parcel of open land bearing Plot No. 22, admeasuring 190 Sq. yards IN Arka Enclave, in Sy. Nos. 488/A and 488/AA situated at Maheshwaram village and Mandal, Ranga Reddy District Telangana and bounded as follows: **North**: Plot No.23, **South**: Plot No.21, **East**: 30' Wide Road, **West**: Plot No. 32

SCHEDULE D PROPERTY

All that amounts payable on the death of the deceased AvutiChandrakala as detailed below: a) Policy Nos. L907951_A, L907951_B, L907951_Cby TSGLI, Govt. of Telangana. b) Policy No. AP-468328-CS and AP 575279 CS, c) SBI Life Insurance Policy No: 51547400908, d) CPS Amount vide Pran Account No: 11052006344, e) Gratuity Amount

(BY ORDER OF THE COURT)
Sd/- **N. AARTI**, Advocate,
Kiran Palakurthi & Associates.
Flat No. 202, Vandanas' Celesta Apts.
Alkapuri, Nagole, Hyderabad.

BEFORE THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT ; L.B.NAGAR
G.W.O.P.No. 103 OF 2023

Between:
Rapolu Eswaramma and Anr. ...Petitioners
AND
Avuti Shiva Kumar ...Respondent
To,
Whomsoever it may concern

Please take notice that the above -named Petitioners have filed the above G.W.O.P. against the Respondents seeking the relief of appointing Petitioner No. 1 as guardian to the person and property of the Petitioner No. 2, on the file of Hon'ble Principal District Judge. Rangareddy District. At L.B. Nagar. The above said GWOP is posted on **14.12.2023.** Therefore, if anyone have any objection and wish to contest the above said GWOP, they can appear before the Hon'ble Principal District Judge, Rangareddy District, At L. B. Nagar, on the above said date at 10:30 AM either in person or through pleader. Otherwise, the matter will be decided Ex -Parte.

PETITION SCHEDULE PROPERTIES

SCHEDULE A PROPERTY

All that piece and parcel of open land bearing Plot No. 77, admeasuring 163 Sq. yards, equivalent to 136.28 Sq. Mtrs., in Sy. Nos. 13, 14, 16, 17, 18 & 60, situated at Nadergul Village, Balapur Mandal (Previously Saroornagar Mandal), Ranga Reddy District under Badangpet Nagarpanchayat, Champapet. Telangana and bounded as follows- **North**: Plot No. 78, **South**: Plot No. 76, **East**: Plot No. 61, **West**: 30'Wide Road.

SCHEDULE B PROPERTY

All that piece and parcel of House No. 7-243/A/1 (PTIN No. 1177031903) on Plot No. 243, admeasuring 130 Sq. yards or equivalent to 108.69 Sq. mtrs., having plinth area 740 Sft., with RCC Roof in Sy. Nos. 77 Part & 90 Part situated at Balapur Village, Balapur Revenue Mandal, Ranga Reddy District and bounded as follows- **North**: Plot No.244, **South**: Plot No. 242, **East**: 30' Wide Road, **West**: Plot No. 192

SCHEDULE C PROPERTY

All that piece and parcel of open land bearing Plot No. 22, admeasuring 190 Sq. yards IN Arka Enclave, in Sy. Nos. 488/A and 488/AA situated at Maheshwaram village and Mandal, Ranga Reddy District Telangana and bounded as follows: **North**: Plot No.23, **South**: Plot No.21, **East**: 30' Wide Road, **West**: Plot No. 32

SCHEDULE D PROPERTY

All that amounts payable on the death of the deceased AvutiChandrakala as detailed below: **a)** Policy Nos. L907951_A, L907951_B. L907951_Cby TSGLI, Govt. of Telangana. **b)** Policy No. AP-468328-CS and AP 575279 CS, **c)** SBI Life Insurance Policy No: 51547400908, **d)** CPS Amount vide Pran Account No: 11052006344, **e)** Gratuity Amount

(BY ORDER OF THE COURT)
Sd/- **N. AARTI**, Advocate,
Kiran Palakurthi & Associates.
Flat No. 202, Vandanas' Celesta Apts.
Alkapuri, Nagole, Hyderabad.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



జంగంకుంటలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

- ప్రభుత్వ భూమి కబ్జా చేశారని నిర్ధారణ
- పనులు నిలిపివేసిన అధికారులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలంలోని ఎంపీ పటేల్‌గూడలో ఓ రియల్టర్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నాడని గ్రామస్తుల ఫిర్యాదుతో అధికారులు చర్యలు తీసుకున్నారు. సోమవారం ఎంపీపటేల్ గూడ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిలో అపార్ట్‌మెంట్ నిర్మిస్తుండగా సంబంధిత అధికారులు పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహించారు. జంగంకుంటను కబ్జా చేశారని నిర్ధారించారు. ఆరు గుంటలకు పైగా ఆక్రమణకు గురైనట్లు తెలిపారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన వాటిని అధికారులు కూల్చివేశారు. పనులు నిలిపివేయాలని తహసీల్దార్ రియల్టర్లకు చెప్పినా కనీసం పెడచెవిన పెట్టలేదు. పోలీసులకు సమాచారం ఇచ్చి పనులు నిలిపివేయాలని తెలిపారు. దీంతో ఆక్రమణదారులు అధికారులపై చిందులేశారు. గ్రామస్తులు వచ్చి పనులు నిలిపివేయాలని ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికారులను కోరగా సర్వే పూర్తి స్థాయిలో చేస్తామని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, ఇరిగేషన్ డీఈ ఉషా, ఏఈ రాజ్యలక్ష్మి, టీపీఓ అబీబ్‌ఉన్నీసా, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి పరామర్శ



శ్రీకాంత్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. మండల పరిధిలోని వీర్లపల్లికి చెందిన ఇటుకపల్లి శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ నేపథ్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విషయం తెలుసుకొని క్షతగాత్రుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నర్సింహా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సొంతూరుకు వెళ్తుండగా..

- స్కార్పియోను ఢీకొట్టిన లారీ
- భర్త మృతి, భార్యాపిల్లల పరిస్థితి విషమం



కృష్ణారెడ్డి (ఫైల్)

ఇబ్రహీంపట్నం: భార్య పిల్లలతో సంతోషంగా జీవించే పచ్చని కుటుంబం. ఓ రోడ్డు ప్రమాదం వారి జీవితాలను చిదిమేసింది. లారీ చోదకుడి నిర్లక్ష్యానికి కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర దుఃఖ సాగరంలో నిండిపోయారు. స్కార్పియో వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో భర్త అక్కడికక్కడే మృతి చెందగా భార్య పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన ఆదివారం అర్ధరాత్రి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ మైబెల్లి తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గుల మండలం పెద్ద మాడ్గుల్‌కు చెందిన కృష్ణారెడ్డి(47), అతని భార్య కృష్ణవేణి(42), కుమారుడు భార్గవ్‌రెడ్డి(21), కూతురు ఇందు(19) స్కార్పియో వాహనంలో నగరంలోని ఉప్పల్ నుంచి స్వగ్రామానికి వెళుతున్నారు. ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాలయం వద్దకు రాగానే వెనుక వైపు నుంచి వేగంగా లారీ ఢీకొట్టింది. దీంతో వాహనం రోడ్డు పక్కకు వెళ్లిపోయింది. ఈ ఘటనలో తలకు గాయమైన కృష్ణారెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు వదలగా, భార్య కృష్ణవేణికి తీవ్రగాయాలు కావడంతో పరిస్థితి విషమంగా మారింది. భార్గవ్‌రెడ్డి, ఇందులకు సైతం తీవ్రగాయాలు కావడంతో నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

హైనా దాడిలో దూడ మృతి

భయందోళనలో గ్రామస్తులు



మృతి చెందిన దూడను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

నందిగామ: హైనా దాడిలో పశువుల పాకలో ఉన్న గేదె దూడ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తాటిగడ్డతండాలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. అటవీ సెక్షన్ అధికారి రవీందర్, బీట్ అధికారి అజీజ్ కథనం ప్రకారం.. తండా సమీపంలో నేనావత్ గోవింద్ ఆదివారం సాయంత్రం పశువులను పాకలో కట్టేసి ఇంటికి వెళ్లిపోయారు. సోమవారం ఉదయం వచ్చి చూసే సరికి ఓ గేదె దూడను గుర్తు తెలియని క్రూరమృగం తిని వెళ్లిపోయిందని గ్రామస్తులకు తెలిపారు. దీంతో తోటి రైతులు ఘటనా స్థలానికి చేరుకొని పులి దాడి చేయ డంతోనే దూడ మృతిచెందిందని భయందోళనలకు గురైయ్యారు. సమాచారాన్ని అటవీ అధికారులకు తెలియజేయడంతో సెక్షన్ ఆఫీసర్ రవీందర్ తమ సిబ్బందితో అక్కడకు వెళ్లి పరిశీలించారు. దాడి చేసిన జంతువు పులి కాదని, హైనా దాడి చేసిందని వారు స్పష్టం చేశారు. నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు పశువుల పాకల వద్ద లైట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

ఆధార్.. ఏమిటీ బేజార్!

- ఒకే అప్‌డేట్ కేంద్రం ఉండటంతో ఇబ్బందులు
- పడిగాపులు కాస్తున్న స్థానికులు



చేవెళ్ల మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం వద్ద గుమిగూడిన ప్రజలు

చేవెళ్ల: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని పథకాలకు ఆధార్ కార్డు తప్పనిసరి అనడంతో నిత్యం కేంద్రాల వద్ద ప్రజలు పడిగాపులు కాశారు. ప్రస్తుతం సైతం అవే ఇబ్బందులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. చేవెళ్ల మండల కేంద్రంలో నియోజకవర్గానికి సంబంధించి ఒక్కటే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయటంతో నిత్యం అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తున్నారు. సోమవారం కూడా చేవెళ్లలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద ఉన్న ఆధార్ కేంద్రం దగ్గర ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆధార్ అప్‌డేట్, మార్పులు చేర్పులకు సంబంధించి విపరీతంగా జనాలు తరలివచ్చారు. సాయంత్రం వరకు ఉన్నా చాలా మందికి ఆధార్ అప్‌డేట్ పనులు కాకపోగా సమయం అయిపోయిందని రేపు రావాలని సిబ్బంది చెప్పారు. ఇలా ప్రతిరోజు జరుగుతూనే ఉందని ప్రజలు వాపోతున్నారు. వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలను ఎత్తుకొని మహిళలు, విద్యార్థులు ఆధార్ కేంద్రం వద్ద పడిగాపులు కాశారు. ప్రతి రోజు కొంత మందికే ఆధార్ అప్‌డేట్ అవుతుండటంతో మిగతావారు రోజూ వచ్చి వెళ్లిపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు ప్రజలు మండలాల వారీగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరినా ఏ అధికారి స్పందించలేదని వాపోతున్నారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిందని ఇప్పుడైనా ప్రజల సమస్యలు పట్టించుకుంటారా లేదా అవే ఇబ్బందులు పడాలా అని ప్రశ్నిస్తున్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఈ ఆధార్ కేంద్రాలను మండలాల వారీగా ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

గంజాయి పట్టివేత

ఇబ్రహీంపట్నం రూరల్: గంజాయి విక్రయించే ఓ వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణయ్య వివరాల ప్రకారం.. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగుళూరు ఔటర్ సర్వీస్ రోడ్డులో శ్రీశ్రీ ఏరోసిటీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న అశుతోష్ చౌబే వద్ద గంజాయి ఉందని ముందుస్తు సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. అతని దగ్గర నుంచి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అతడు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

బైక్ అదుపు తప్పడంతో ఘటన

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణ సమీపంలోని షాద్‌నగర్ రోడ్డులో ఆదివారం రాత్రి బైక్ అదుపుతప్పి కిందపడటంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందారు. దీనికి సంబంధించి ఆమనగల్లు ఎస్ఐ బాల్‌రాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తలకొండపల్లి మండలం కర్కాస్ తండాకు చెందిన కేతావత్ గోపాల్(43) మోటార్ బైక్‌పై ఆదివారం మధ్యాహ్నం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లిలో బంధువుల ఎంగేజ్‌మెంట్‌కు వచ్చారు. అనంతరం రాత్రి స్వగ్రామానికి వెళుతుండగా పట్టణ సమీపంలో రైస్‌మిల్లు మూలమలుపు వద్ద అదుపుతప్పి కింద పడటంతో ఆయన అక్కడి కక్కడే మృతిచెందారు. దీనిపై మృతుని భార్యకేతావత్ చిట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాల్‌రాం తెలిపారు.

నోటీసులు జారీ



నోటీసులు అందజేస్తున్న కార్యదర్శి

కుల్కచర్ల: అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో పర్మిషన్ లేని ఇళ్లు, షెడ్ల నిర్మాణాలు చేపట్టిన పలువురికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను పాటించి ఇళ్ల, షెడ్ల నిర్మాణాలకు అనుమతులు పొందాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కార్యకర్తల కృషి వెలకట్టలేనిది: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని కలిసి నేతలు

కుల్కచర్ల: కాంగ్రెస్ పార్టీ గెలుపులో కార్యకర్తల కృషి వెలకట్టలేనిదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల నాయకులు రామ్మోహన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించడంలో కార్యకర్తల కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యకర్తలు ప్రజలందరికీ వారధిగా నిల్చుని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించి పార్టీ అధికారంలోకి రావడానికి పని చేశారని చెప్పారు. కార్యకర్తలతో పాటుగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం పని చేస్తామని వివరించారు. కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షుడు కవ్రె భరత్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్, నాయకులు కనకం మొగులయ్య, జోగు వెంకటయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


మంత్రిని కలిసిన ఉపాధి జేఏసీ జిల్లా అధ్యక్షుడు



మంత్రిని కలిసిన నవీన్‌కుమార్

అనంతగిరి: ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీతక్కను వికారాబాద్ జిల్లా ఉపాధి హామీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బి.నవీన్‌కుమార్ మర్యాదపూర్వంగా హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువస్తామన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ



ట్రాన్స్‌ఫార్మర్‌పై పడిన విద్యుత్ స్తంభాలు



వ్యవసాయ పొలంలో విరిగి పడిన విద్యుత్ స్తంభాలు

- విరిగిన విద్యుత్ స్తంభాలు
- 25 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం

పెద్దేముల్: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఐదు విద్యుత్ స్తంభాలు విరగడంతో పాటు రెండు 25 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమైన సంఘటన పెద్దేముల్ మండలంలో సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పెద్దేముల్ ఇన్‌చార్జి ఏఈ సందిప్, ఆత్కూర్ సర్పంచ్ భర్త శాంతప్ప తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల ఆత్కూర్ గ్రామ సమీపంలో శివాలయం వద్ద గ్రామానికి కిలో మీటరు దూరంలో తాండూరు–జహీరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభాల ద్వారా ఏజీఎల్, వాటర్ సప్లయ్‌కు విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం సుమారు 3గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఐదు విద్యుత్ స్తంభాలు విరగడంతో పాటు రెండు 25హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్లపై స్తంభాలు పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో వాటర్ సప్లయ్, రైతులకు కరెంటు సరఫరా నిలిచిపోయింది. రెండు రోజుల తరువాత వాటర్ సప్లైకి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఏజీఎల్‌కు మాత్రం పూర్తిగా విద్యుత్ సరఫరా నిలచిపోయింది. ఈ ప్రమాదంతో సుమారు రూ.లక్షకు పైగా నష్టం వాటిల్లిందని విద్యుత్ అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేస్తామని ఇన్‌చార్జి ఏఈ సందిప్ వెల్లడించారు. మండలంలో రెండేళ్ల నుంచి పర్మినెంట్ ఏఈ లేక, ఉన్న ఏఈలు పది రోజులకు ఒకసారి రావడంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై తాండూరు ఏడీ ఆదినారాయణను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. త్వరగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

శిఖం భూమి కబ్జా

- వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సత్యయ్య ఫిర్యాదు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సంఘం నేతలు

దోమ: శిఖం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సత్యయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పురుషోత్తంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 47లో ఆరు ఎకరాల ఐదు గుంటల శిఖం భూమి గ్రామానికి చెందిన కనికిరెడ్డి బాల్‌రెడ్డి, కనికిరెడ్డి భగవంత్‌రెడ్డి అనే ఇద్దరు రైతులు అక్రమంగా కాస్తులో కొనసాగుతూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆ భూమి విషయమై గతంలో ఉన్న తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా, శిఖం భూమి సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయించి కబ్జా నుంచి విముక్తి కల్పించారని అన్నారు. మళ్లీ అదే రైతులు కబ్జాకు పాల్పడేందుకు యత్నిస్తున్నారని వాపోయారు. శిఖం భూమిలో ఉన్న కాలువలను జేసీబీతో పూడ్చి వేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకుని శిఖం భూమి కాపాడాలని ఏమ్మార్వోకు విన్నవించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రఘురాం తదితరులు ఉన్నారు.